అంటరు.. అన్లేదంటరు!

తిమ్మిని బమ్మిగా, బమ్మిని తిమ్మిగా చేయడంలో.. అన్న మాటలను అనలేదని చెప్పడంలో కాంగ్రెస్ నేతలను మించినవారు మరొకరులేరు. ఎన్నికల ప్రచారం మొదలైనప్పటి నుంచి 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు, రైతు భరోసా, ఫాక్స్‌కాన్ తరలింపు, రైతుబంధుకు మోకాలడ్డు, ఉద్యోగ హామీ వంటి అంశాలపై కాంగ్రెస్ నాయకులు మాటమార్చడమే ఇందుకు ఉదాహరణలు.

- స్పెషల్ టాస్క్ బ్యూరో



▪ 10 హెచ్‌పీ మోటర్లు

బావులు, బోర్లకు 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలి. మూడు గంటల్లో పొలం పారుతుంది .
- రేవంత్ రెడ్డి (14.11.2023)

టెక్నికల్‌గా నేను అలా అన్లేదు. అసలు ఉచిత కరెంటు పేటెంట్ రైటే కాంగ్రెస్‌ది.
- రేవంత్ రెడ్డి (27.11.2023)

▪ రైతుబంధు

రైతుబంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలి
-ఈసీకి రేవంత్ రెడ్డి లేఖ (26.11.2023)

ఆ లేఖ నేను రాయలేదు. అది నకిలీది
-రేవంత్ రెడ్డి (26.11.2023)

▪ 3 గంటల కరెంటు

రైతులకు మూడు గంటల కరెంటు చాలు. 24 గంటల ఉచిత కరెంట్ అనవసరం
- రేవంత్ రెడ్డి (11.07.2023)

3 గంటలు చాలని నేనన్నట్టు సీఎం కేసీఆర్ చెప్తుండు. నేను అలా అన్లేదు
- రేవంత్ రెడ్డి (27.11.2023)

▪ ఉద్యోగాల హామీ

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం
-కాంగ్రెస్ మ్యానిఫెస్టో (03.05.2023)

ఐదేండ్ల సమయం ఉందిగా.. అప్పుడు చూద్దాం
-కర్ణాటక సీఎం సిద్ధరామయ్య (26.11.2023)

▪ ఫాక్స్‌కాన్

హైదరాబాద్ నుంచి బెంగళూరుకు మీ ఫాక్స్‌కాన్‌ను తరలించండి
- ఫాక్స్‌కాన్‌కు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లేఖ (4.11.2023)

అది నకిలీ లెటర్. దీనిపై సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా
- డీకే శివకుమార్ (4.11.2023)

▪ రైతు భరోసా

రైతు భరోసా సాయం యజమాని, కౌలుదారుల్లో ఎవరో ఒక్కరికే ఇస్తం
-రేవంత్ రెడ్డి (25.11.2023)

నేను అలా అన్లేదు. రైతులు, కౌలుదారులు, రైతు కూలీలందరికీ రైతు భరోసా ఇస్తాం
-రేవంత్ రెడ్డి (26.11.2023)

కరెంటు ఒప్పందం

తెలంగాణలో కాంగ్రెస్ రాగానే టీఎస్ జెన్‌కోతో ఒప్పందం చేసుకొని కర్ణాటక పరిశ్రమలకు తెలంగాణ కరెంటును సరఫరా చేస్తాం
-కర్ణాటక విద్యుత్తు మంత్రి కేజే జార్జ్ (28.11.2023)

దీన్ని కూడా రేపు అనలేదు అంటారేమో?

రాష్ట్రంలో నాలుగురోజులు వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- తీవ్ర తుఫానుగా మారే అవకాశం
- వాతావరణశాఖ అధికారుల వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. బంగాళాఖాతంలోని దక్షిణ అండమాన్ సమీపంలోని మలక్కా జలసంధిలో సోమవారం ఏర్పడిన అల్పపీడనం బుధవారం పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత వాయవ్య దిశగా పయనించి 48 గంటల్లో తీవ్ర తుఫానుగా మరవచ్చని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రానున్న నాలుగురోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీగా వానలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సిరిసిల్ల, జనగామ, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో వానలు పడతాయని వెల్లడించారు. ఏపీలోని అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశముందని చెప్పారు.

అమెరికాలో హనుమకొండ జిల్లా వాసి మృతి

గోవర్ధన్‌రెడ్డి (ఫైల్)

హసన్‌పర్తి, నవంబర్ 28: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హనుమకొండ జిల్లా వాసి మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం గంటూర్‌పల్లికి చెందిన పెద్ది గోవర్ధన్‌రెడ్డి (45)కి కుమారుడు, కూతురు ఉన్నారు. కుమారుడు పెద్ది వంశీకృష్ణ 20 నెలల క్రితం అమెరికాలోని అట్లాంటాలో ఎమ్మెస్సీ చదవడానికి వెళ్లాడు. కుమారుడిని చూడటానికి గోవర్ధన్‌రెడ్డి ఈనెల 4న విజిటింగ్ వీసాపై అమెరికా వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున అక్కడ గోవర్ధన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడం కోసం కుటుంబసభ్యులు మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ కలిసి వేడుకోగా, ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా రప్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పాక్ కళాకారులపై నిషేధానికి సుప్రీం నో

సంకుచిత మనస్తత్వం తగదని హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 28: పాకిస్థాన్‌కు చెందిన కళాకారులెవరూ భారత్‌లో ప్రదర్శనలివ్వకుండా, పనిచేయకుండా నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. సంకుచిత మనస్తత్వాన్ని వీడాలని పిటిషనర్‌కు సూచించింది. సినీ కళాకారుడు, కార్మికునిగా పని చేస్తున్న ఫాయిజ్ అన్వర్ ఖురేషి వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తున్నట్టు జస్టిస్‌లు సంజయ్ ఖన్నా, ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం తీర్పు చెప్పింది. అంతే కాకుండా పిటిషనర్‌పై బాంబే హైకోర్టు చేసిన వ్యాఖ్యల తొలగింపునకు తిరస్కరించింది. 'ఇలాంటి విజ్ఞప్తులతో ఒత్తిడి తేవద్దు. సంకుచిత మనస్తత్వంతో ఉండొద్దు' అంటూ పిటిషనర్‌కు హితవు పలికింది.

25 ఏండ్లలో 23 సార్లు ఫెయిలైనా..

బోపాల్, నవంబర్ 28: సంకల్పం బలంగా ఉంటే విజయం తథ్యమని నిరూపించారు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌కు చెందిన రాజ్‌కరణ్ బారువా (56). సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఆయన ఈ ఏడాది జబల్‌పూర్‌లోని రాణి దుర్గావతి వర్సిటీ నుంచి గణితంలో పీజీ డిగ్రీ పొందారు. 1996లో పురావస్తు శాస్త్రంలో పీజీ చేశారు. రెండో పీజీ పట్టా పొందడం విశేషం కాకపోయినా.. అందుకోసం ఆయన పాతికేళ్లపాటు 23 సార్లు ఫెయిలైనా పట్టు వదలకుండా శ్రమించడమే విశేషం. 'నేను బంగ్లాల్లో పని చేస్తూ గుడిసెల్లో జీవించాను. నాకు చాలా సార్లు అవమానం జరిగింది. నా యజమానులు నాతో కటువుగా మాట్లాడేవారు. నాకు రాత్రిపూట తీరిక దొరికినప్పుడల్లా మెట్లపై కూర్చొని చదువుకొనేవాడిని' అని ఆయన తన జీవితాన్ని నెమరువేసుకున్నారు.

ఐక్యూ టెస్ట్‌లో రెండేండ్ల చిన్నారి గిన్నిస్ రికార్డ్

'మెన్సా'లో చోటు దక్కించుకున్న అత్యంత పిన్న వయస్కురాలు

న్యూయార్క్, నవంబర్ 28: ఒక మనిషి తెలివితేటల్ని తెలిపే ప్రమాణం 'ఐక్యూ' (ఇంటెలిజెన్స్ కోషెంట్). దీనిని కొలిచే 'స్టాన్‌ఫర్డ్-బైనెట్ ఇంటెలిజెన్స్ స్కేల్స్'లో అమెరికాకు చెందిన రెండేండ్ల చిన్నారి 99 శాతం స్కోరింగ్ చేసి, 'మెన్సా'లో చేరిన అత్యంత పిన్న వయస్కురాలిగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. కెంటకీ రాష్ట్రం క్రెస్ట్‌వుడ్‌కు చెందిన ఇస్లా మెక్‌నాబ్ (2) తన తెలివితేటలతో వరల్డ్ రికార్డు సృష్టించింది. అత్యధిక ఐక్యూ కలిగిన వ్యక్తుల సంఘం 'మెన్సా'లో సభ్యురాలిగా చోటు దక్కించుకుంది. 'స్టాన్‌ఫర్డ్-బైనెట్ ఇంటెలిజెన్స్ స్కేల్స్'లో తన వయసు పిల్లల్లో ఆమె చూపిన అత్యద్భుతమైన ప్రతిభకుగాను ఈ రికార్డు సొంతమైంది. 100 దేశాలకు చెందిన దాదాపు 1,40,000 మంది 'మెన్సా ఇంటర్నేషనల్'లో సభ్యత్వాన్ని పొందారు. దీంట్లో చేరాలంటే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐక్యూ టెస్ట్‌లో 98శాతం స్కోరింగ్ సాధించాలి.

బాండ్‌పేపర్ల పేరిట కాంగ్రెస్ కొత్త డ్రామా

- కర్ణాటకలో ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదు
- మొసలి కన్నీళ్లకు కరిగిపోతే వచ్చే ఐదేండ్లు కన్నీళ్లే
- నిరుద్యోగులని మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

కర్ణాటకలో కాంగ్రెస్ నేతలు రాసిచ్చిన బాండ్‌పేపర్‌ను ప్రదర్శిస్తున్న కవిత

ఖలీల్‌వాడీ, నవంబర్ 28: బాండ్‌పేపర్ల పేరిట కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త డ్రామాకు తెర తీశారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. 137 ఏండ్ల చరిత్ర కలిగిన పార్టీ ఈ స్థాయికి దిగజారిందని ఎద్దేవా చేశారు. జీవన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, భట్టివిక్రమార్క వంటి పెద్దపెద్ద నాయకులు కూడా బాండ్ పేపర్ రాసివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు విశ్వాసం కోల్పోయిందో చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌తో కలిసి మంగళవారం నిజామాబాద్ క్యాంప్ కార్యాలయంలో కవిత విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే డ్రామా చేసిందని, 223 సీట్లలో పోటీ చేసిన ఆ పార్టీ అభ్యర్థులు హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చారని, కానీ ఏవీ అమలు చేయలేకపోయారని తెలిపారు. కర్ణాటకలో 2.60 లక్షల ఉద్యోగాలను 100 రోజుల్లో భర్తీ చేస్తామన్న హామీని నెరవేర్చలేదన్నారు.

మాకంటే జాబ్‌లు ఎక్కువ ఇచ్చినట్టు చూపితే ఓట్లు అడగం..

నిరుద్యోగంలో హర్యానా మొదటి స్థానంలో, రాజస్థాన్ రెండో స్థానంలో ఉన్నదని కవిత తెలిపారు. తెలంగాణలో 2.32 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని, 1.60లక్షల ఖాళీలు భర్తీ చేశామని చెప్పారు. 'ఏ రాష్ట్రంలోనైనా తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే మేం ఒక్క ఓటు కూడా అడగం' అని కవిత సవాల్ విసిరారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 13 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక్క జాబ్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇలాంటి వారు తెలంగాణలో యువతతో మీటింగ్ పెట్టడం ఆశ్చర్యంగా ఉందని వాపోయారు. మొసలి కన్నీళ్లకు బలైతే వచ్చే ఐదేండ్లు కన్నీళ్లు తప్ప ఏమి మిగలవని యువతను హెచ్చరించారు.

రోడ్‌షోకు విశేష స్పందన

జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత మంగళవారం జగిత్యాల పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. జగిత్యాలలో తొలిసారి గులాబీ జెండా ఎగురవేసింది డాక్టర్ సంజయ్‌కుమార్ అని, గతంలో వచ్చిన 60వేల మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీతో రెండో సారి గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి నిజంగా ప్రజల కోసం పనిచేసి ఉంటే బాండ్ పేపర్ రాసిచ్చే పరిస్థితి వచ్చేదా?' అని ప్రశ్నించారు.

'సామాన్యుడి మాట' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి తదితరులు

'సామాన్యుడి మాట' ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం స్వయంపాలనలో జరుగుతున్న అభివృద్ధి ఫలాలను, వాటిని ప్రజలు అనుభవిస్తున్న తీరును వారి మాటల్లోనే సేకరించి 'సామాన్యుడి మాట' పేరిట 'నమస్తే తెలంగాణ' పత్రిక సంపాదకీయం పేజీలో ఒక కాలం నడిపించింది. ఈ కాలంను రచయిత గడ్డం సతీశ్ సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యాసాలన్నింటినీ కలిపి సతీశ్ సామాన్యుడి మాట పేరిట ఓ సంకలనంగా తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నమస్తే తెలంగాణ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను అప్పగించిన పనిని గడ్డం సతీశ్ నూరుశాతం పూర్తి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో న్యూస్ నెట్‌వర్క్ ఇన్‌చార్జి ఎస్జీవీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎడిటర్ తుమ్మలపల్లి రఘురాములు, చీఫ్ ఆఫ్ బ్యూరో ఓరుగంటి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgm-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 NOTICE FOR PRIVATE SALE OF GOLD 28/11/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been registered as for in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2023 as shown below.

Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :- 19436100041504,19436100050629,19436100050645,19436100052294,19436400026105,19436400026113,19436400026121, 19436400039462,19436400039470,19436400039486,19436400041310,19436400045329,19436400047937,19436400039652,19436400046483,19436400040981, 19436400042375,19436400048646,19436400041492,19436400041559,19436400042185,19436400045386,19436400045444,19436400047325,19436400049412, 19436400045493,19436400047424,19436400048156,19436400049214,19436400039652,19436400046483,19436400045650,19436400045667,19436400045675, 19436400045634,19436400045642,19436500008797,19436500008821,19436500008847,19436500009555.

Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam- 507002, Ph No. 08742228800 :-23036400031396.

Br. Karim Nagar: H.No:9-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :- 23086400007532,23086400007797,23086400007805,23086400007823,23086400007821,23086400004026,23086400007466,23086400004156,23086400007375.

Br. L.B.Nagar: Plot No. 142/A, Sbh Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, Rangareddi, Telangana- 500 074, Ph no. 04024037333:- 16726400021467,16726400024222,16726400024230,16726400015691.

Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527:- 16026500006850,16026400049117,16026400049596,16026400046956,16026500007084,16026400057037,16026400048754,16026500006785,16026400056795, 16026500006710,16026400032691,16026400043805,16026500008694,16026400048341,16026400054102,16026500009328,16026400040333,16026400045842, 16026400049257,16026400040793,16026400050041,16026400048216,16026400040801,16026400058674,16026400049224,16026400040827,16026400049935, 16026400049208,16026400051808,16026400051683,16026400049232,16026400051592,16026400057409,16026400049190,16026400043219,16026400050446, 16026400049182,16026400050164,16026400041783,16026500006868,16026500006835,16026500006876,16026400049174,16026500007106.

Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad,- 500 047, Ph no.0 40-27050638:- 16676400029244,16676400032347,16676400032511,16676400032628,16676400032883,16676400020961,16676400033121,16676400033113,16676400033394, 16676400033402,16676400033428,16676400034913,16676400037478,16676400034913,16676400036397,16676400036603,16676400038823,16676400039831, 16676400039334,16676400040761,16676400036604,16676400040678,16676400035845,16676400035852,16676400035860,16676400035878,16676500001390

Br. Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road, Near Paradise Circle, Secunderabad, Hyderabad- 500 003, Ph no. 040-27890256 :- 13956100065356,13956400016778,13956400014344,13956500003247,13956400015863,13956400017016, 13956400017085,13956500003355,13956400015836,13956400017230,13956400015549,13956500003750,13956400014245,13956400017248,13956400018216, 13956500003890,13956100059573,13956400017289,13956400016693,13956500004229,13956100065869,13956400017305,13956400017313,13956500004500, 13956100059599,13956400017297,13956400017867,13956500003916,13956100059607,13956100065654,13956400017859,13956500003676,13956400014708, 13956100065984,13956400017485,13956500003675,13956400014997,13956400017172,13956400015697,13956500005085,13956400015473,13956400017351, 13956400014682,13956500004625,13956400016752,13956400014855,13956400017453

Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddy- 500 049, Ph no.0 40-23044355 :- 16886400046128,16886500016983,16886500017052,16886500017110,16886400046110,16886400068486,16886400068833,16886400069161,16886400045849, 16886400052464,16886400068882,16886400060832,16886400057414,16886400050302,16886400068981,16886500017169,16886400057928.

Br. Uppal Kalan: Main Road, Uppal, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 039, Ph no.040-27203599 :- 15836400043055,15836400037461,15836400037479,15836400038741,15836400043014,15836400034724,15836400043105,15836400043618,15836400030862, 15836400036323,15836400043477,15836400036307,15836400036315,15836400036299,15836400031498,15836400031407,15836400041265,15836400043378, 15836400043861,15836400041620,15836400037308,15836400036505,15836100293786,15836400038873,15836400041364,15836400040630,15836400041372, 15836100299726,15836100289156,15836100273515,15836100297423,15836100294396,15836400036696,15836400043444,15836400038055,15836400038379, 15836400036372,15836400039848,15836400036273,15836100297316,15836100297324,15836400029781,15836400037578,15836400036154,15836500004641, 15836500004940,15836500005871,15836100280132,15836100285113,15836100285394,15836100289067,15836100289354,15836100289926,15836100300227, 15836400036881,15836100297686,15836100298280,15836400032413,15836400036448,15836400036455,15836400034872,15836400037339,15836400037398, 15836400037404,15836400040010,15836400040150,15836400040572,15836500004411,15836500005376,15836400037580,15836400037586,15836400039608, 15836500004510,15836500005442,15836400040135,15836100294461,15836100267582,15836100288398,15836400036760,15836400037255,15836400037016.

Br. Warangal: 11-25-131, SSS Plaza, Mg Road, Warangal, Warangal Urban, Telangana- 506 002, Ph no. 0870 2500159 :- 17566100059808,17566400038627,17566400042882,17566400046638,17566400024551,17566400038096,17566400042800,17566400046851,17566400026093, 17566400035785,17566400043072,17566400031250,17566400029968,17566400040979,17566400043239,17566400045680,17566400033818,17566400042116, 17566400043445,17566400042876,17566400038670,17566400042694,17566400043775,17566400038270,17566400037660,17566400042702,17566400044070, 17566400045309,17566400037967,17566400042710,17566400044641,17566400042793,17566400036163.

Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad, Telangana, 500 004, Ph no. 040-23322966 :- 13326100093958,13326400002311,13326100094154,13326400001339.

Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana- 500 082, Ph no. 040 23357575 :- 14736100165326,14736400027556,14736400029085,14736500005999,14736100165334, 14736400027846,14736400029073,14736500006401,14736100165342,14736400027887,14736400028297,14736500006591,14736100165920,14736400029190, 14736400029305,14736500006690,14736400018508,14736400028687,14736400030569,14736500006732,14736400018647,14736400028992,14736400031289, 14736500006815,14736400018654,14736400029024,14736400031624,14736500007094.

Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:- 15556400017988,15556400018663,15556100279804,15556400017962,15556100277007,15556400021535,15556100276017,15556100280571,15556100280704, 15556400016281,15556500000453,15556400021311,15556100279805,15556100279904.

Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075 :- 15696100619798,15696400022297,15696100620853,15696400019459,15696700006305,15696400022677,15696100619855, 15696700006487,15696400024970,15696100621737,15696400022051,15696400022735,15696400024301,15696100613973.

Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Telangana, Medak, Telangana-502 032, Ph no. 08455281145 :- 16056400062685,16056400073858, 16056400073098,16056400073108,16056400073031,16056400073338,16056400073452,16056400073551,16056400073296,16056400072397,16056400074278, 16056400072736,16056400074005,16056400064768,16056400070870,16056400070805,16056400073130,16056400073841,16056100279128.

Br. Sangareddy: Elevated Ground Floor, Shri. Rajarajeshwari Castle, Plot No.5, Tirumala Enclave, Sy No.2, Pothireddypally, Sangareddy, Telangana, 502032 :- 23536400000861

Bangalore 28-11-2023 Vice President & Zonal Head